

మన అంకుశం
అవినీతిపై అక్షర సమరం
సంచలన సాయంకాలం దినపత్రిక
MRR 69 TV

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 255 | సోమవారం 7 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# టెక్నాలజీ వినియోగించండి

## క్రైం రేట్ జీవో కావాలి





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైం రేట్ స్టేట్ గా ఆంధ్రప్ర దేశ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రై మ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని - మిగతా3లో

### చంద్రబాబు వంద చెబితే..

## లోకేష్ రెండొందలు చెబుతున్నాడు



- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
- చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్ధానాలు ఎందుకు ఇచ్చారు?
- ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయ్యరా?
- అడిగితే మక్కెలు విగకొడతాం, తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు.

## 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి

### డిక్లరేషన్‌కు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**(అంకుశం, అమరావతి, జూలై 7):**



క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌ను ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. జూన్ 30న విజయవాడలో క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్‌లో చేసిన డిక్లరేషన్‌కు ఆమోదం లభించింది. ఈ మేరకు ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.
మరావతిని క్వాంటమ్ గేట్ వే హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా "అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్"ను రూపొందించారు. క్వాంటమ్ పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే అతి పెద్ద క్వాంటమ్ బెడ్‌గా క్వూ%-%చిప్%-%ఇన్‌ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో ప్రభుత్వం వెల్లడించింది. 2026లో ప్రారంభమయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ, ఫెలోషిప్‌లు అందజేయాలని నిర్ణయించారు.

# నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

- పనిచేసే వారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తిలేదు
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం... వినడానికి సిద్ధంగా ఉన్నాం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి నెల్లూరు**



తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు, కేడర్ ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొంది స్తున్నాం. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం, 4నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా ఎఎంసిలు, దేవాలయ కమిటీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం అని అన్నారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటామని కార్యకర్త అధినేత అని ఎవరికి ఏ కష్టం వచ్చినా నాకు చెప్పవచ్చునని వారికి తోడుగా ఉంటానని నారా లోకేష్ అన్నారు రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండే విధంగా మనమందరము ఐకమత్యంతో కష్టపడి - మిగతా3లో

### మచ్చా దత్తరెడ్డి

# సూపర్ సెంచరీ



**మచ్చా దత్తరెడ్డి 83 బంతుల్లో 100(నాటౌట్) పరుగులు 6 సిక్సర్లు, 11 ఫోర్లు**

**చిత్తూరు 455 ఆలౌట్ అనంతపురం 199/4.. అభిషేక్ రెడ్డి డబుల్ సెంచరీ**

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం జులై 07:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ డే మ్యాచ్లో అనంతపురం జిల్లా జట్టు పోరాడుతోంది అనంతపురం జిల్లా చిత్తూరు జిల్లా జట్ల మధ్య జరుగుతున్న పోటీ ఆసక్తిగా మారింది చిత్తూరు జిల్లా జట్టు భారీ స్కోరు చేసింది తర్వాత బ్యాటింగ్ చేసిన అనంతపురం జిల్లా జట్టు చిత్తూరు ఫాస్ట్ బౌలర్ల దాటికి అనంతపురం జట్టు కుప్పకూలింది ఒక దశలో వరుసగా నాలుగు వికెట్లు కోల్పోయిన అనంతపురం జిల్లా జట్టు రంజీ క్రీడాకారులు గిర్నాథరెడ్డి మచ్చా దత్త రెడ్డి ఆదుకున్నారు ఇద్దరూ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో అనంతపురం జట్టు పోరాడుతోంది రెండో రోజు ఆటో సమయానికి ఇంకొక వికెట్ పడకుండా 199 పరుగులు చేసి ఆడుతుంది ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి మెరుపు సెంచరీతో మరోసారి తన బ్యాట్ ను ఝులిపించాడు మచ్చ దత్తారెడ్డి గ్రౌండ్ నలుమూలల ఫోర్లు సిక్సర్లు కొట్టి ఆకట్టుకున్నారు - మిగతా2లో

# టెక్నాలజీ వినియోగించండి..

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చున్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం%-% మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు

-మొదటిపేజీ తరువాయి

తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజలు తేరగా ఉన్నారా?. ఒక్కసారి గ్రామాల్లో తిరగండీ.. ఎవరికి మక్కెలు విరగకొడతారో తెలుస్తుంది.

మాయమాటలు చెప్పేవాళ్ళను మోసగాళ్ళని అనలా? వద్దా?. కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోతారు. చంద్రబాబు వంద అబద్దాలు చెబితే.. లోకేష్ రెండు వందల అబద్దాలు చెబుతారు. ఏప్రిల్.. మే మాసంలో రైతులు అన్నదాత సుఖీభవ ఇస్తామని లోకేష్ అసెంబ్లీ సాక్షిగా చెప్పాడు. ఇప్పుడు ఏ నెల నడుస్తుందో రైతులు,ప్రజలు గుర్తించాలి. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు వెళ్ళాలి అని బొత్స పిలుపు ఇచ్చారు.

పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జి వంగా గీతా మాట్లాడుతూ.. ఎన్నికల తరువాత పిఠాపురంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాకు వెన్నంటే ఉన్నారు. ఏలేరు వరదల సమయంలో జగన్ వెంట జనం ఉన్నారు అని చూపించారు.

దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక వీదికో రెండు బెల్టు షాపులు పెట్టారు. నాణ్యమైన గంజాయి వ్యాపారం చేసి యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారు. చంద్రబాబు మాటలను రాష్ట్ర ప్రజలు విశ్వసించరు. చంద్రబాబు మాటలకు విలువలు.. విశ్వసనీ



యత ఉండదు. అందుకే బాబు హమీలకు నాది భాధ్యత అని గత ఎన్నికల్లో పవన్ చెప్పారు. ఇద్దరు మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయారు.

ధాన్యాగారంగా ఉన్న పిఠాపురంలో ఇప్పుడు రైతుల పరిస్థితి ఏమిటీ?. నాలుగు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన చంద్రబాబు.. ఇప్పటి వరకు కుప్పాన్ని...స్వర్ణ కుప్పం ఎందుకు చేయ్యలేదు. సుపరిపాలనలో తొలి అడుగుకు టీడీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేస్తున్నారు.

జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అయిన తరువాత పిఠాపురం నియోజకవర్గం కు పవన్ ఎన్నిసార్లు వచ్చారు?. పిఠాపురం లో ప్రజల సమస్యల మీద ఒక్క క్షణం ఆలోచించే పరిస్థితిలో లేరు. వాలంటీర్ల ద్వారా అదృశ్యమయ్యారని చెప్పిన పవన్.. మరి ఆ మహిళలను వెనక్కి తీసుకువచ్చారా?. కాపు సామాజిక వర్గంలో యువత పవన్ ను హీరోగా భావించి వెనుక తిరిగారు. వారంతా ఇప్పుడు తమను తాము ప్రశ్నించుకోవాలి. పవన్ ముఖ్యమంత్రి అవ్వడం కోసం పార్టీ పెట్టారా?. లేదంటే చంద్రబాబును ముఖ్యమంత్రి ని చేయ్యడానికి పార్టీని పెట్టారా? చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేయ్యాలని తాపత్రాయ పడే పవన్ ను హీరోగా చూడడం ఖర్మ.

వంగవీటి మోహన రంగా , ముద్రగడ పద్మనాభం లాంటి వాళ్ళను కాపులు హీరోలుగా చూడాలి. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి..బయటకు వచ్చి మైక్ పట్టుకున్న వ్యక్తిని హీరోగా చూడడం దౌర్భాగ్యం. రానున్న రోజుల్లో పవన్ కల్యాణ్‌కు, వంగా గీతా కు మధ్య ఉన్న వ్యత్యాసం పిఠాపురం ప్రజలకు కచ్చితంగా తెలుస్తుంది. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురం లో పవన్ అంతం అయ్యేలా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి.

తోట నరసింహం మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి వైఎస్ జగన్. దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. మేనిఫెస్టోను భగవత్ గీత,బైబిల్,ఖురాన్ గా ఆరాధించారు. మరో 15-20 ఏళ్ళు కూటమి కలిసే ఉంటుందని పవన్ అంటున్నారు. పిఠాపురం లోనే కూటమీకి బీటలు వారాయి. జెండాలతో.. కుర్చీలతో కూటమి నేతలు కొట్టుకుంటున్నారు.

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

**కాకినాడ :** కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు. కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్లుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు.



మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు. బైపాస్ స్టార్ట్ కాక మందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాడగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళుతుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం

## మచ్చా దత్తరెడ్డి సూపర్ సెంచరీ

-మొదటిపేజీ తరువాయి

వన్డే మ్యాచ్ తరహాలో మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ చేయడంతో చిత్తూరు జిల్లా జట్టు ఏమి చేయాలో దిక్కు తోచలేదు అనేకసార్లు చిత్తూరు బౌలర్లను మార్చిన మరలా ఒక వికెట్ కూడా చిత్తూరు తీయలేకపోయింది మచ్చ దత్త రెడ్డి కేవలం 83 బంతుల్లో 6 సిక్సర్లు, 11 ఫోర్లతో 100 (నాటౌట్) పరుగులు పూర్తి చేశాడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్ లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ లో రెండోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 316/3 బ్యాటింగ్ కు వచ్చిన చిత్తూరు 115.2 ఓవర్లలో 455 పరుగులు చేసి ఆలౌట్ ఆయింది. చిత్తూరు జిల్లా బ్యాటర్ అభిషేక్ రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో డబల్ సెంచరీ సాధించారుచిత్తూరు బ్యాటర్లు అభిషేక్ రెడ్డి (240) పృథిరాజ్ (132) పరుగులు చేశారు. అనంతపురం బౌలర్లు వినయ్ కుమార్ 4, దీపక్ 2, రాజుకుల్లాయ్యప్ప 2, ప్రదీప్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు అనంతరం మొదటి ఇన్నింగ్స్ ను ప్రారంభించిన అనంతపురం రెండోవ రోజు ఆట ముగిసే సమయానికి 44 ఓవర్లలో 199 పరుగులకు 4 వికెట్లను కోల్పోయింది. 73 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన అనంతపురం 5వ వికెట్ కు మచ్చా దత్తరెడ్డి, గిరీనాథ్ రెడ్డి కలసి 126 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు అనంతపురం బ్యాటర్ మచ్చా దత్తరెడ్డి 83 బంతులోనే 6 సిక్సర్లు, 11 ఫోర్లతో 100 (నాటౌట్) పరుగులు పూర్తి చేశాడు. చిత్తూరు బౌలర్లు శ్రీకాంత్ 2, సాయినాథ్, మాధవ్ చెరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

### నెల్లూరు 44 పరుగుల ఆధిక్యం

రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో నెల్లూరు, కడప మ్యాచ్ రెండోవ రోజు కడప ఓవర్ నైట్ స్కోర్ 47/1 బ్యాటింగ్ కు వచ్చిన కడప 69.1 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ ఆయింది దీంతో నెల్లూరు నెల్లూరు మొదటి ఇన్నింగ్స్ 44 పరుగుల ఆధిక్యం సాధించింది. కడప బ్యాటర్లు షైక్ అసిఫ్ 62, వంశీకృష్ణ 54 పరుగులు తీశారు నెల్లూరు బౌలర్లు భరత్ 4, అఖిల్ 3, మాధవ్ 2, సుతేజ్ రెడ్డి 1 వికెట్ తీసుకున్నారు. నెల్లూరు తన రెండో ఇన్నింగ్స్ లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో 179/6 పరుగులు తీశారు రేవంత్ రెడ్డి 76, సుబ్రహ్మణ్యం 33 పరుగులు చేశారు. కడప బౌలర్లు షైక్ అరిఫ్ 3, షరీఫ్ 2, షైక్ మహమ్మద్ 1 వికెట్ తీసుకున్నారు. రేపు మూడవరోజు మ్యాచ్ కొనసాగుతుందని ఈ టోర్నమెంట్ ఈనెల 16వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమ లింగారెడ్డి తెలిపారు

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

**న్యూఢిల్లీ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

## నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

-మొదటిపేజీ తరువాయి




ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నారా లోకేష్ సూచించారు రాష్ట్రంలో వైయస్ జగన్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని ప్రతి మంచి పనిని వారు వ్యతిరేకిస్తున్నారని మనం ప్రజలకి వాస్త విషయాలు ఎప్పటికప్పుడు చెబుతూ ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకుల సైతం నిత్యం కార్యకర్తలకు తోడుగా ఉండాలని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ పార్టీ కార్యకర్తలని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని అందరూ నాయకులు ఆ విధంగా పని చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నారా లోకేష్ నెల్లూరు పర్యటన విజయవంతం చేశారు అడుగడుగునా మంత్రి నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి

## ఇండోసోల్ వద్దు

**నెల్లూరు :** కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు"కరేడు" గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్ట్‌లు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పుజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు.

# ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా..





**- : ప్రజల ఆశీస్సులు మాకు ఇవ్వండి.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాం**

**- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 07** :అనంతపురం జిల్లాఉరవకొండ పట్టణంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని గత ఎన్నికల్లో మాట ఇచ్చామని, ఆ మాటను నెరవేర్చి 6 నెలల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం పట్టణంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకాన్ని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్ కింద 22 కోట్ల రూపాయలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకంలో భాగంగా 16.35 కోట్ల రూపాయల నిధులతో కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు నిర్మించిన తాగునీటి పథకాన్ని మంత్రి ప్రారంభించారు.

- ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఆ మేరకు 01.01.2025న పనులు మొదలుపెట్టి 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తూ 6 నెలల్లో తాగునీటి పథకం పనులను పూర్తి చేశామన్నారు. ఉరవకొండ పట్టణ తాగునీటి సమస్యకు ఈరోజు పరిష్కారం లభించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురి అయిన ఉరవకొండ పట్టణ తాగునీటి వ్యవస్థని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

- ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఈ సప్రిన్, ఏఈలు ఐజయ్య, దివ్య, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపీడీవో రామిప్రసాద్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'స్వర్ణ కడప' అందరి బాధ్యత : జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత





స్వర్ణ కడప ఆవిష్కరణ బాధ్యత అందరిదీ అని, ఇందుకోసం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర %ూ%4 ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ పై చైర్మన్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత అధ్యక్షతన కడప కలెక్టరేట్ లో సోమవారం జరిగింది. ముందుగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పవర్ ప్రెజెంటేషన్ ద్వారా స్వర్ణ కడప ఆవిష్కరణకు చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్ ను వివరించారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా విజన్ రూపొందించారన్నారు. దీనిలో భాగంగా గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారన్నారు. పేదలను అన్ని విధాలా ఉన్నత స్థాయికి తీసుకచ్చేలా ధనికుల సాయం తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా, ధనికులను మార్గదర్శకాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కడపలో 70 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు. వారిని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే బాధ్యత ఉద్యోగులు,ప్రజాప్రతినిధులదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, మాధవీ రెడ్డి, గుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పై వైసీపీ నేతల అనుచిత వాక్యలు దుర్మార్గం

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 7:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పై వైసీపీ నేతల అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గమైన చర్య అని తమ స్థాయికి మరిచి విమర్శలు చేస్తున్నారని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ ఎక్కడైనా శింగనమల నియోజకవర్గ పరిధిలో అక్రమ ఇసుక జరిగితే రాజకీయాలకు సంబంధం లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటుంటే వైసీపీ నేతలకి కనబడలేదా అని ప్రశ్నించారు. మీ ఒక్క ఛాన్స్ ప్రభుత్వంలో ఇసుకను దేవరకొండ మాదిరిగా నిల్వ చేసే ప్రభుత్వము మాది కాదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమఇసుక మాఫియా తో కోట్ల రూపాయలు సంపాదించిన సంగతి రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని మాట్లాడిన విధంగా జిల్లా వైసీపీ నేతలు మాట్లాడేది మానుకొని, అక్రమ ఇసుక గురించి కూటమి ప్రభుత్వంపై జరుగుతున్న విషపు మాటలు నిరూపించే దమ్ముందా అని పేర్కొన్నారు. సాక్ష్యాలుంటే నిరూపించండి, అంతేగాని రాజకీయ గుర్తింపు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు గారి పై చౌకబారు మాటలు మానండి. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇసుక లేకుండా చేసి, భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేసి, ఇసుక ధరలు ఆకాశాన్ని అంటే లాగా చేసిన వైసీపీ పార్టీని ప్రజలు మరిచిపోయే పరిస్థితిలో లేరని తెలిపారు. ప్రకృతి వరమైన ఇసుకను ప్రజలకు ఉచితంగా ఇవ్వకుండా వైసీపీ నేతలు చేసిన అక్రమ ఇసుక గురించి రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా తెలుసన్నారు. దేశంలో వైసీపీ పార్టీ కి రాజకీయ పార్టీ గా కాదు, అక్రమ ఇసుక పార్టీ అనే నామధేయంగా పేరు మారు మ్రోగుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎద్దేవాచేశారు.

# ఏపీలో చంద్రన్న సంక్షేమ రాజ్యం

**పుట్టపర్తి పెద్ద కమ్మవారిపల్లెలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి**





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జులై 7:** ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చంద్రన్న సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారి పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ముందుగా పెద్ద కమ్మ వారిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మేళ తాళాలతో ఆ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర కు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్దారు. తొలి ఏకాదశి వెంకటేశ్వర స్వామి దాసంగాలు పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం లో గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాజీమంత్రి ప్రత్యేకంగా హాజరయ్యారు. గ్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ముందుగా వినాయకునికి పూజ నిర్వహించారు. అక్కడి నుంచి వేంకటేశ్వర ఆలయంలోను ,రాముని ఆలయంలో సీతా శ్రీరాముడికి ,సత్యసాయి బాబా కు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రం ద్వారా వెల్లడించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువుగా ఉందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నూతన బోరు వేయడానికి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ పిలిపించారు. అక్కడికక్కడే బోరు బండి పిలిపించి కొత్తగా బోరు వేయాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించడంతో తక్షణం బోరు వాహనం పిలిపించి నూతన బోరు వేశారు. నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గంట వ్యవధిలో గ్రామస్తుల అడిగిన త్రాగునీటి సమస్యకు గంటలో పరిష్కారం చూపారు. స్థలదాతలైన ముమ్మనేని కుటుంబ ముమ్మనేని వెంకట్రాముడు, ముమ్మనేని వెంకటనారాయణ, మరియు వారి కుటుంబ సభ్యులు ఊరు సమస్యను తమ సమస్యగా భావించి బోరు వేయడానికి స్థలాన్ని కేటాయించారు. గతంలో త్రాగునీటి సమస్య కొరకు త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి కూడా స్థలాన్ని కేటాయించారు. అడిగిన మరుక్షణమే నూతన బోరు వేయించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పెద్ద కమ్మవారి పల్లి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. . . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ , , పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ,జులై,7 :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ,రామ సుబ్బయ్య, ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం....

జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా



**అంకుశం న్యూస్ నంద్యాల జులై 7** : నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 07-07-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా IPS గారు ఫిర్యాదిదారుల నుంచి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ N.యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## వడిశలేరులో MRPS ఆవిర్భావంలోమంద కృష్ణ మాదిగ జన్మ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ 07:** రంగంపేట మండలం వడిశలేరులో MRPS ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం మరియు రక్త దాన శిభిరం ను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల, వడిశలేరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు-జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 07:** అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు.సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 6 అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరి ష్కారం లభిస్తుందని ఎంతో ఆశతో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆశ్రయిస్తున్నారన్నారు. వారి నమ్మకానికి మరింత బలం చేకూర్చే విధంగా అర్జీదారుడు సంతృప్తి కొలమానంగా పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాల్సిందేనని. ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని అధికారులను హెచ్చరిం చారు. మానవతా ధృక్ప థంతో సానుకూలతతో సమస్యలను పరిష్కరించ డంపై దృష్టి పెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారులు సిబ్బంది నుంచి స్పష్టమైన సమాచారం తీసుకొని సమస్యలను పరిష్కరించి ఆర్జీదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రతి వారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆర్డీ వో దేవరకొండ అఖిల, కార్యాలయం పరిపాల నాధికారి బివిఎస్ భాస్క రరావు డివిజన్ స్థాయి అధికారులు డి ఎల్ డి వో విజయలక్ష్మి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కరించండి




**పామిడి నందు సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 567 అర్జీలు**

**, రీ ఓపెన్ కి తావు లేకుండా నాణ్యతగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అంకుశం న్యూస్, అనంతపురము , జూలై07:** అనంతపురం జిల్లాలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అర్జీదారులు సమృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నందు వచ్చే అర్జీలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత - నిస్తోందని, సదరు అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా, అర్థవంతంగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని ఎలాంటి అలసత్వం ఉండరాదని, బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గ పరిధిలోని పామిడి మండల కేంద్రంలోని జగన్నాథ పద్మావతి ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. , అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ప్రజల నుండి జెసి శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ , డిఆర్ఓ మలోలా, ఎస్డీసీ లు మల్లికార్జున, తిప్పెనాయక్,ఆనంద్, రామకృష్ణా రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, జేడి వ్యవసాయ శాఖ ఉమా మహేశ్వరమ్మ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు పీజీఆర్ఎస్ నందు 567 అర్జీలు వచ్చాయని తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతగా, వాటిని అర్థవంతంగా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలని రీ ఓపెన్ కి తావివ్వరాదని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా గడువులోపు పరిష్కరించాలని సూచించారు. వచ్చిన పలు అర్జీల వివరాలను ఎక్సెల్ షీట్ లో పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బందికి సంబంధించి ఇంకను పెండింగ్ ఆర్డర్లు ఉంటే సత్వరమే పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పామిడి తాసిల్దార్ షర్మిల, ఎంపీడీవో తేజోష్న, కార్మిక సంక్షేమ బోర్డు అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ డీఎస్పీ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ తహశీల్దార్లు అర్జీ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి తలుపుతట్టి పథకాలు ఇస్తున్న ప్రభుత్వం




**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**19వ డివిజన్ సాయినగర్ లో తొలి అడుగు- ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం**

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 7:** అనంతపురం జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 19వ డివిజన్ సాయి నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చాలా చోట్ల ఒకటవ తేదీ పింఛన్ ఇంటికి వచ్చి అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఇంట్లో ఉన్న అందరి పిల్లలకి వచ్చిందని కొందరు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల ఎమ్మెల్యే దగ్గుపాటికి కొన్ని విజ్ఞప్తులు కూడా చేశారు. సూర్య నగర్ కాలనీవాసులు మరువ వంక వలన ఇబ్బందులు పడుతున్నామని భారీ వర్షాలు వచ్చిన సమయంలో కాలనీలోకి నీరు వస్తోందని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ నడిమి వంక, మరువంక ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. మరికొన్నిచోట్ల ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణాల గురించి విజ్ఞప్తులు చేయగా ఇవి కూడా ఈ ఏడాదిలోనే మొదలవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే కీలకమైన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల మీద ప్రత్యేకించి హర్షం వ్యక్తమవుతోందన్నారు. తొలి ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించారన్నారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వలన 35వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. తాజాగా మరికొన్ని ఆటోమొబైల్ పరిశ్రమలు తీసుకొస్తున్నారని, సోలార్ ఇండస్ట్రీస్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలోనే అమరావతి, పోలవరం నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కార్యక్రమాలు చేసినా చెప్పుకోలేకపోయామన్నారు. ఈసారి చేసిన వాటి గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఇంకా నాలుగు ఏళ్లలో చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని ప్రజల నుంచి పూర్తి సహకారం అవసరమని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ బాలాంజనేయులు, డివిజన్ నాయకులు లక్ష్మీదేవమ్మ , ఓబుల్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దిన్, కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు మనోహర్, మాజీ కార్పొరేటర్లు సరళ, మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, డిష్ ప్రకాష్, దాడి మల్లికార్జున, సరిపోటి శ్రీకాంత్, రమాదేవి, వడ్డే భవాని, అయేషా, మణి రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, సుంకన్న, శ్రీనివాస్ గౌడ్, ఈడిగ నాగభూషణం, బెస్త పవన్ కుమార్, గంగవరం అంజి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పవర్‌గ్రిడ్‌ను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డోమన్ యాదవ్



**అంకుశం న్యూస్ విజయవాడ జులై 7:** విజయవాడ రూరల్ మండలం నున్నలోని పవర్ గ్రిడ్‌ను ఇటీవల సదరన్ రీజియన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్-1 (ఎస్ఆర్‌టీఎస్ - 1) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా (ఈడీ) బాధ్యతలు స్వీకరించిన డోమన్ యాదవ్ సోమవారం సందర్శించారు. ఈడీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా విజయవాడ వచ్చిన ఆయన తొలుత ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గా దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నున్నలోని పవర్‌గ్రిడ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) ఏసీ శంకరయ్య, సీజీఎం (అడ్మినిస్ట్రేటివ్) టీవీఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలసి అతిథి గృహం ఆవరణలో యాదవ్ మొక్కలు నాటారు. అనంతరం పవర్‌గ్రిడ్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ కె నాగ మోహనరావు, డీజీఎం సమ్మయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ దృష్టికి చేనేత సమస్యలు

**రాష్ట్ర చేనేత నేత గిర్రాజు నాగేష్**



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 7:** పట్టు పరిశ్రమ నిలయం ప్రపంచంలో ప్రఖ్యాతి నొందిన ధర్మవరం పట్టు చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ దృష్టికి పలు అంశాలు వివరించినట్లు రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ సోమవారం పేర్కొన్నారు. మంత్రి ని అమరావతి లో ఆయన నివాసం లో కలిసి ఈ విషయం పై మాట్లాడినట్లు గిర్రాజు నాగేష్ తెలిపారు.త్వరలో ధర్మవరం నియోజకవర్గం లో మంత్రి సత్య కుమార్ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ పాదయాత్ర లలో ధర్మవరం సమస్యలు పరిష్కారం, చేనేత అభివృద్ధి కోసం చర్యలు వుంటాయని అన్నారు. ధర్మవరం నియోజకవర్గం నకు మంత్రి సత్య కుమార్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయం గా ప్రజా పరిపాలన చేయడం విశేషం అన్నారు.ఏడాది పాలన ప్రగతి కి నాంది పలుకుతోందని అన్నారు. ధర్మవరం చేనేత పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో మరింత ప్రగతి సాదిస్తుందని అన్నారు.

## శాంతమైన అనపర్తిని హింసానికీ, దౌర్జన్యాలకీ కేంద్రంగా మార్చిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తిలో దళితులపై అధికార పచ్చ పార్టీ నేతల రౌడీయిజం**

**ఎస్సీ మహిళపై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ గూండాకి ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుమారుడుఅండ**

**నిందితులకు ఎమ్మెల్యే ఇంట్లోనే రక్షణ - మహిళలపై దాడి చేసేవారికి ఎమ్మెల్యే ఆశ్రయం కల్పిస్తున్నారా?**

**అధికార పార్టీ నేతల దాడులు, దౌర్జన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 07:** అనపర్తి నియోజకవర్గంలోని దుప్పలపూడిలో దళిత మహిళపై అధికార కూటమికి చెందిన పచ్చ నేతలు దాడి చేసిన దారుణ సంఘటన తీవ్ర దుమారం రేపుతోంది.అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సొల్లు రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు మనోజ్ రెడ్డి అండతోనే ఈ దాడులు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పెట్రోల్ బంక్‌లో దళిత మహిళపై బూతులు, దాడులు చేసిన ఘటన మరువక ముందే... ఇప్పుడు దుప్పలపూడిలో మరోసారి దళిత మహిళా, యువకులపై అధికార తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లమిల్లి వెంకటరెడ్డి (ఎన్.వి) తన అనుచరులతో కలిసి దాడి చేసిన ఘటన కలకలం సృష్టిస్తోంది. దాడిలో గాయపడి అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుంగ వీరబాబు, కొమ్ము బుజ్జి, ఇతర బాధితులను వైయస్ఆర్‌సీపీ నాయకులు పరామర్శించారు. బాధితుల నుంచి ఘటన వివరాలు తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతకుముందు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిపై, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలపై కూడా దాడులు చేశారు. ఇటీవల ఒక జర్నలిస్టుని కూడా బలవంతంగా బంధించి, ఖాళీ బాండు పేపర్లపై సంతకాలు చేయించారు. ఇదే విధంగా గతంలో జరిగిన ఓ ప్రమాదం వ్యవహారంలో సెటిల్‌మెంట్ పేరుతో బాధితుల్ని డబ్బు కోసం బెదిరించడం, అడిగినంత ఇవ్వలేదని ఇనుప రాడ్లతో దాడి చేయడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళ పై దాడి చేసిన నిందితులు ప్రస్తుతం రామవరం లోని ఎమ్మెల్యే నివాసంలో ఆశ్రయం పొందుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి, మహిళల హక్కులకు ఎదురుదెబ్బ అని డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మహిళా సాధికారికత గురించి గొప్పగా మాట్లాడిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఇప్పుడు మహిళలపై దాడులను ప్రోత్సహించడం తీవ్రంగా ఖండించదగినదని పేర్కొన్నారు. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితులకు న్యాయం జరగకపోతే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజా పోరాటం చేస్తాం అని ఆయన హెచ్చరించారు. పోలీసుల విధ్వంసకర నిష్క్రియత వల్ల ప్రజల్లో భయాందోళనలు నెలకొంటున్నాయని, ఇకనైనా పోలీసులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

## సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ గంటి, ఎమ్మెల్యే వేగళ్ల



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 07:** కూటమి ప్రభుత్వ విజయాలను తలుపు తట్టి గడపగడపకు వివరించడమే సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం అని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధూర్ అన్నారు. ఆదివారం రాయవరం మండలంలోని సోమేశ్వరం, మాచవరం, మండపేట మండలంలోని ఏడిద గ్రామాలలో ఆయన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుతో కలసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వృద్ధులను, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా మొదటగా రాష్ట్రంలో పింఛన్ల పండగ నెలకొందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా నగదు తల్లి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల్లో ఆనందం వెల్లువిరుస్తుందన్నారు. ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ప్రజలలో కూటమిపై అపారమైన నమ్మకం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వ విజయాలను తలుపు తట్టి ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరవైముగ్గురు నాయనార్ల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు.



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 07:** ప్రత్తిపాడు నియోజకవర్గం రాచపల్లిలో శ్రీ అపీత కుంచాబా సమేత శ్రీ అరుణాచాలేశ్వర స్వామి వారి దేవస్థానంలో అరవైముగ్గురు నాయనార్ల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా స్వామి వార్లను దర్శించుకున్న వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్,మాజీ ఉపముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డ్ మెంబర్ జ్యోతుల నెహ్రూ,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, నాయకులు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.